**ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!**

# ధరణి పోతే దళారులే..

- పట్వారీ వ్యవస్థను తెచ్చేందుకు కాంగ్రెస్ కుట్ర
- వాళ్లొస్తే పటేల్ వద్ద చేతులు కట్టుకోవాల్సిందే..
- హస్తం పార్టీకి బుద్ధి చెబుతామంటున్న రైతులు
- ధరణి పోర్టల్‌కు జేజేలు కొడుతున్న కర్షకలోకం



## పట్వారీ వ్యవస్థతో తీవ్ర ఇబ్బందులు

ధరణి రద్దుచేస్తే మళ్లా దళారులు రాజ్యమేలుతారు. దళారుల నుంచి రైతు లను కాపాడేందుకే తెలంగాణ ప్రభుత్వం ధరణి వ్యవస్థను తీసుకొచ్చింది. కాంగ్రెస్ నాయకులు తాము అధికారంలోకి వస్తే ధరణి తీసేస్తామని అంటు న్నారు. అలాచేస్తే మునపటిలా రైతులు అధికారుల చుట్టు చెప్పులు అరిగేలా తిరగాల్సిందే. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రోజుల్లో పహాణీ కావాలంటే పట్వారీల చుట్టూ తిరిగేవాళ్లం, డబ్బులు ఇయ్యకుంటే పని అయ్యేది కాదు. తెలంగాణ రాక ముందు పట్వారీ వ్యవస్థతో తీవ్ర ఇబ్బందులు పడ్డాం. ధరణి వచ్చాక తాసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగే బాధ తప్పింది. నిమిషాల వ్యవధిలో పని పూర్తయిపోతుంది. వారం, పది రోజుల్లో పాస్‌బుక్కు నేరుగా ఇంటికే వస్తుంది. కేసీఆర్ రైతు పక్ష పాతి అందుకనే రైతుల బాగు కోరుతున్నడు. రైతులు బాగుంటే చూ సి ఓర్వలేని కపట కాంగ్రెస్ నాయకులు, రైతులను నిండా ముంచాలనే ఉద్దేశంతో చూస్తున్నారు. వారి ఆటలు తెలంగాణలో సాగవు, ఇక్కడి రైతులం చాలా తెలివిగా ఉన్నాం. కలలో కూడా కాంగ్రెస్‌కు ఓటేయ్యం మళ్లా కేసీఆర్ సర్కారునే గెలిపించుకుంటాం.

**-ప్రవీణ్‌రెడ్డి రైతు దంతనూరు గ్రామం**

## పట్వారీ వ్యవస్థతో రైతు ప్రాణాలకే ముప్పు



పెద్ద సార్ వచ్చిన తర్వాత రైతులకు ఫ్రీ కరెంట్, రైతుబంధు, రైతుబీమా ఇవ్వడంతో మాకు ఎక్కడ లేని ధీమా వచ్చింది. కొంతమంది రైతులు కాంగ్రెస్ పాలనలో ప్రవేశపెట్టిన పట్వారీ వ్యవస్థతో భూముల పంచాయతీ, అధికారుల వేధింపులతో ఆత్మహతలు చేసుకున్న ఘటనలు సీఎం కేసీఆర్ దృష్టికి రావడంతో రైతులకు పెట్టుబడిగా ఆర్థిక సాయంతోపాటు ఎక్కడా సమస్యలు ఉండకూడదనే ఉద్దేశంతో ఎంతో మంది మేధావులతో చర్చించి ధరణి పోర్టల్ తీసుకొచ్చారు. దీంతో భూసమస్యలు చాలా వరకు తొలిగిపోయాయి. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి పోర్టల్‌ను రద్దు చేసి పట్వారీ వ్యవస్థను తీసుకొస్తామని చెప్పడం నాలాంటి ఎంతో మంది రైతులకు ఇబ్బందిగా ఉంది. ఒక వేళ పట్వారీ వ్యవస్థ మరోసారి ప్రవేశ పెడ్డితే రైతులకు సమస్యలు మొదలై వారి ప్రాణా లకే ముప్పు కలుగుతుంది. నాకు వారసత్వంగా వచ్చిన భూమిని నా పేరు మీద రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు ఇరవై ఏండ్ల కిందట నానా తిప్పలు పడ్డా. కానీ ఇప్పుడు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని చలానా కట్టి తాసీల్దార్ కార్యాలయానికి పోతే రిజిస్ట్రేషన్ చేసి పది, పదిహేను రోజులు తిరగక ముందు పట్టాదారు పాసు పుస్తకాలు చేతికి వస్తున్నాయి. ఇదంతా ధరణి పోర్టల్ వల్లనే సాధ్యం. రైతులు అప్పటి, ఇప్పటి పరిస్థితులను గమనించి మనకు ఎవరు అధికారంలోకి వస్తే బాగుటుందో ఐదు ఏండ్లకో కసారి వచ్చే ఎన్నికల్లో అన్ని రకాలుగా ఆలోచన చేసి ఎన్నుకుంటే మంచిగా ఉంటుంది.

**-కడియాల చిన్ననర్సింహ, రైతు, అమరచింత**

## నిమిషాల్లో రిజి స్ట్రేషన్ పూర్తి



ధరణితో రైతుకు భరోసా కలుగుతుందనే విషయంలో ఎలాంటి సందేహం లేదు. వ్యవసాయ భూములపై యాజమాన్య హక్కులు ఉన్న వారందరూ ధరణి పోర్టర్‌లోకి రావడంతో భూములు కొన్నా, అమ్మినా మ్యుటేషన్ నిమిషాల వ్యవధిలో పూర్తవుతుంది. గతంలో తాసీల్దార్ ఆఫీస్ చుట్టూ తిరిగి వాళ్లు అడిగినంత డబ్బు చేతిలో పెట్టి పని కానిచ్చేవాళ్లం. ప్రస్తుతం ధరణి పోర్టల్ ద్వారా పైరవీకారులను ఆశ్రయించకుండా నేరుగా రైతులు తాసీల్దార్ ఆఫీస్‌లోనే రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకుని వెంటనే ఈ-పాసుబుక్కు తీసుకుంటున్నారు. ధరణి పోర్టర్ రద్దయితే డిజిటల్ రికార్డులు మాయం అవుతాయి. గ్రామాల్లో కొట్లాటలు, గొడవలు పెరిగిపోయి పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. గొడవలు, అవమానాలు భరించలేక ఎందరో రైతులు బలవన్మరణాలకు పాల్పడిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వ్యవస్థ బాగుంది. ధరణి తీసేస్తే దళారి వ్యవస్థ వస్తుంది.

**- సంగనమోని రంగస్వామి, యువరైతు**
**తెల్లరాళ్లపల్లి, పాన్‌గల్ మండలం**

## పోర్టల్‌పై కాంగ్రెస్ కుట్ర



ధరణిపై కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తుంది. తెలంగాణ ప్రభుత్వం ధరణి తీసుకరా వడంతో రైతులకు ఎంతో మేలు జరిగిం ది. కాంగ్రెస్ పార్టీ ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తే రైతులకు మళ్లీ పైరవీలు, లంచాలు పట్వారీ వ్యవ స్థతో తిప్పలు తప్పవు. గతం లో భూమి రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వా త దాని అమలు కోసం వీఆర్వోల చుట్టూ తిరిగి రైతులు నానా ఇబ్బందు లు పడేవారు. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వంలో అలాంటి పరిస్థితి లేదు రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే మ్యుటేషన్ జరిగి అదే రోజు ఈ-పాస్ బుక్కు రైతుల చేతిలో పెట్టి పంపిస్తున్నారు. ధరణి రద్దుతో రైతుల భూములకు అసలుకే మోసం వచ్చే అవకాశం ఉంది. వీఆర్వో వ్యవస్థ పోయి ధరణి రావడంతో రైతులు సంతోషంగా ఉన్నారు. గతంలో తాసీల్దార్ ఆఫీస్ చుట్టూ తిరిగి వాళ్లు అడిగినంత డబ్బు చేతిలో పెట్టి పని కానిచ్చేవాళ్లం. ప్రస్తుతం ధరణి పోర్టల్ ప్రారంభించిన తర్వాత వీఆర్వో వ్యవస్థ దోపిడీ, రిజిస్ట్రేషన్ ఖర్చులు తగ్గి రైతులకు సులువుగా భూమి హక్కులను పొందుతున్నాడు. ధరణి పోర్టల్ ద్వారా పైరవీకారులను ఆశ్రయించకుండా నేరుగా రైతులు తాసీల్దార్ ఆఫీస్‌లోనే రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకుని వెంటనే ఈ-పాసుబుక్కు తీసుకుంటున్నారు. ధరణి లేకపోతే రైతులు అవస్థలు పడాల్సి వచ్చేది. సీఎం కేసీఆర్ రైతుల పక్షాన ఆలోచించి భూముల సమస్యలకు పరిష్కారం కోసం పట్వారీ వ్యవస్థ లేకుండా ఎవరికీ నయా పైసా ఇవ్వకుండా భూముల కొను గోలు, అమ్మకాలు నిమిషాల వ్యవధిలో జరిగిపోతున్నాయి. గతంలో భూముల క్రయవిక్రయాలు జరిగిన తర్వాత తాసీల్దార్ కార్యాలయం చుట్టూ ఏడాది తిరిగినా పని ఏది కాదు అడుగడుగునా పట్వారీ, తాసీల్దార్లకు లంచాలు ఇచ్చి మ్యుటేషన్ అమలు చేసుకునే వాళ్లం. ధరణి తీసుకొచ్చి తెలంగాణ ప్రభుత్వంలోని సీఎం కేసీఆర్ రైతులను ఆరిగోసల నుంచి తప్పించిండు. ధరణి వచ్చిన తర్వాత రిజిస్ట్రేషన్, పాసుబుక్ అమలు ప్రక్రియ అత్యంత సులభంగా ఒకే దగ్గర పూర్తవుతుంది. ధరణి పోర్టల్ తెచ్చిన సీఎం కేసీఆర్‌కు రైతులు రుణపడి ఉంటారు.

**-ఆంజనేయులు రైతు వెంకటాపురం గ్రామం**

## ధరణితోనే రైతుకు మేలు..



రాష్ట్ర ప్రభుత్వం రైతులకు భూ సమస్యలు లేకుండా చేయాలని ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చింది. దీంట్లో రైతుల భూమి వివరాలు నమోదై ఉంటాయి. తెలంగాణ అందిస్తున్న పెట్టుబడి సాయం రైతుబంధు, రైతుబీమా తదితర పథకాలు రైతులకు సక్రమంగా అందు తున్నాయి. గతంలో పొలం రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే ఇబ్బందులు ఉండేవి. కానీ ఇప్పుడు తాసీల్దార్ కార్యాలయంలోనే రిజిస్ట్రేషన్, భూమి మార్పిడి తదితర ప్రక్రియలు చాలా సులువుగా అవుతున్నాయి. ఎవరికీ ఒక్క రూపాయి కూడా లంచంగా ఇవాల్సిన అవసరం లేదు. క్షణాల్లో భూమి మార్పిడి జరుగు తుండడంతో చాలా సమయం ఆదా అవుతున్నది. ధరణి ఉండడం వల్ల కార్యాలయాల్లోని దళారుల వల్ల విముక్తి చెందుతున్నారు. ప్రతిపక్షాల నాయకులు అధికారంలోకి వస్తే ధరణిని ఎత్తివేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. ధరణి రద్దయితే రైతులు మళ్లీ గోసపడక తప్పదు. రైతుల కష్టాలు తెలిసిన సీఎం కేసీఆర్ సార్‌ను రైతులోకం మరిచి పోకుండా గెలిపించుకుంటాం.

**- జయరాంరెడ్డి, రైతు, అమ్మాయిపల్లి,**
**చిన్నంబావి మండలం**

## చెప్పులరిగేలా తిరిగేటోళ్లం..



అప్పట్ల భూమిని పట్టా చేసుకోవాలంటే తాసీల్దార్ ఆఫీసుకు చెప్పులరిగేలా తిరిగేటోళ్లం. మూడు, నాలుగు నెలలు పట్వారీ సుట్టూ తిరిగినా పనయ్యేది కాదు. వేలకు వేలు లంచాలు ఇచ్చి ఆఫీసు సుట్టూ నెలలు నెలలు తిరిగినా పాసు పుస్తకాలు వచ్చేవి కావు. సీఎం కేసీఆర్ పుణ్యాంతోటి ఇప్పుడేమో తాసీల్దార్ ఆఫీసులనే పనులైతున్నాయి. నిమిషాల్ల పట్టా అయినట్ల కాగితాలు ఇస్తుండ్రు. వారం, పదిరోజుల్ల పట్టాదారు పుస్తకం ఇంటికే వస్తుంది. ఒక్కరోజు కంప్యూటర్ల బుక్ చేసుకుంటే మరుసటి రోజు పనైపోతుంది. ధరణి తోటి ఒక్క వేలిముద్ర పెట్టగానే భూమి మారిపోతుంది. ఇంత అల్కగ పని అయితదని అస్సలనుకోలేదు. ఇంత సక్కగ పనులయ్యేది ఇడిసిపెట్టి కాంగ్రెస్సోళ్లు పాత పద్ధతిని తీసుకొస్తే ఎట్లా. మళ్లగాన పాతపద్ధతి వస్తే తాసీల్దార్ ఆఫీస్సోలకి లంచాలిచ్చి కాళ్లరగనింకె తిరగాల్సిందే. కేసీఆర్ సార్ చేసిన ధరణి మంచిగుంది. ఇదిగాన రద్దు అయితే మళ్ల దోపిడీదారులే వస్తారు. రికార్డులల్ల ఎవ్వరి పేరంటే వాళ్ల పేరు పెట్టి ఇష్టమొచ్చినట్ల తిప్పుతారు. పైసలిచ్చి లేని నెత్తినొప్పి తెచ్చుకున్నట్లయితది. ధరణితోన రైతులకు షానా మేలు జరుగుతుంది. ఎవ్వరి భూమిపైన వాళ్లకే హక్కు ఉంటది. రైతు లేకుండా ఎవ్వరికంటే వాళ్లకి మార్చనింకె ఎవ్వరితరం కాదు. యా ఆఫీసర్‌కు ఎన్ని పైసలిచ్చినా రైతు వేలిముద్ర లేనిది దొంగచాటున ఎవరూ మార్చలేరు. రైతుల బాగుకోసమే కేసీఆర్ సారు ఇంత మంచి ఆలోచన చేసిండు. కాంగ్రెస్సోళ్ల మాటలు వింటే మళ్లీ పాతరోజులే వస్తాయి. ఆనవసరంగా ఆగమైపోతాము. రైతుల కష్టాలు తెలిసిన కేసీఆర్‌సారే మల్ల గెలవాలి.

**- బండి క్రిష్ణయ్య, మూలమల్ల, ఆత్మకూరు.**

## పట్వారీ గిరి వస్తే దళారుల రాజ్యమే..



కాంగ్రెస్‌కు ఓటేస్తే.. వారు అధికారంలోకి వ స్తే మళ్లీ పటేల్, పట్వారీ వ్యవస్థను తీసుకురావాలని చూస్తుంది. ఇదే గనుక జరిగితే మళ్లీ ఈ వ్యవస్థతో లంచావతారులు, దళారీ లు పుట్టుకొస్తారు.. టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి మాటలు చూస్తే రైతులకు అన్యాయం చేసేలా మాట్లాడుతున్నారు. మూడు గంటల కరెంట్ చాలని, మతిభ్రమించి రోజుకో ప్రకటనలు చేస్తున్నా డు. ధరణిని తీసి బంగాళాఖాతంలో వేస్తాడట. వీరికి అధికారం కట్టబెడితే మనకు కష్టాలు తప్పవు. ఇలాంటి వారిని పొలి మేరలు దాటించాలి.. మా బాగోగులు చూసేది సీఎం కేసీఆర్ ఒక్కడే. ధరణి రాకతో భూముల విలువలు పెరిగి పేదోడికి మేలు చేకూరింది. ధరణి రావడంతో దరిద్రం విరగడైపోయింది. గతంలో మాకు తెలవ కుండనే మా భూములు లాక్కునేవారు. నేడు ఆ బాధ తీరింది.. మా భూములకు భద్రత కల్పించిన రైతు బాంధవుడు సీఎం కేసీఆర్. ఈ పోర్టల్‌తో మాకు ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఏర్పడింది. తాసీల్దార్ కార్యాలయంలో దళారీలు కనపడడం లేదు. సామాన్యులకు కూడా నిమిషాల్లో భూమి రిజిస్ట్రేషన్, రోజు వ్యవధిలోనే భూమి ఆన్‌లైన్‌లో నమోదవుతున్నంది. ఇందుకు సంబంధించి సెల్‌ఫోన్‌కు సమాచారం వస్తుంది. దీంతో ధరణిపై భరోసా వచ్చింది. రైతుల కష్టసుఖాలు తెలిసిన నేత ఆయనే.. ఆయన అడుగులో అడుగువేసి ముందుకు సాగుదాం.. కారు గుర్తుకు ఓటేద్దాం.

**- గాండ్ల నరేందర్, రైతు, ఖిల్లాఘణపురం మండలం**